ChimataMusic.com
Patha Patala Parnasala

# కనురెప్ప పాడిందీ.. కనుసైగ పాట

**చిత్రం: జయసుధ (1980?)**

**పాడినవారు: జేసుదాస్, సుశీల**

**సంగీతం: రమేష్ నాయుడు**

**గీత రచయిత:**

---

పల్లవి:

కనురెప్ప పాడిందీ.. కనుసైగ పాట.. కనుసైగ పాట

కనుపాప నవ్వింది.. కనులున్నచోట.. కలగన్నచోట.. అవి కలగన్నచోట

కనురెప్ప పాడిందీ.. కనుసైగ పాట.. కనుసైగ పాట

ChimataMusic.com

చరణం 1:

కలలూరువేళ.. కనుమూత పడగా.. కనుముందు నీ నీడ కదలాడిరాగా

Patha Patala Parnasala

కలలూరువేళ.. కనుమూత పడగా.. కనుముందు నీ నీడ కదలాడిరాగా

కనులెందుకు? ఈ కనులెందుకు?

కలలు చెరిగేందుకు.. చెరిగి పోయేందుకు!

కనుల కనుల కలయికలో.. కలయికల కలవరింతలలో

కలిగే.. కరిగే.. కదిలే.. కదలికలే ఆ కలలు

ఆ కలల వెలుగులే ఈ కనులు.. ఆ కలల వెలుగులే ఈ కనులు

కనురెప్ప పాడిందీ.. కనుసైగ పాట.. కనుసైగ పాట

కనుపాప నవ్వింది.. కనులున్నచోట.. కలగన్నచోట.. అవి కలగన్నచోట

కనురెప్ప పాడిందీ.. కనుసైగ పాట.. కనుసైగ పాట

<u>చరణం 2:</u>

తెలవారువేళ కనురెప్ప విడగా.. కనుముందు నీరూపు కనిపించిపోగా

తెలవారువేళ కనురెప్ప విడగా.. కనుముందు నీరూపు కనిపించిపోగా

కలలెందుకు? ఆ కలలెందుకు?

కథలు మిగిలేందుకు.. మిగిలి నిలిచేందుకు!

మనసు మనసు ఊహాలలో.. మరపురాని ఊసులలో

విరిసే.. కురిసే.. మెరిసే.. మెరుపులవే ఈ కలలు

ఆ కలల వెలుగులే ఈ కనులు.. ఆ కలల వెలుగులే ఈ కనులు!

కనురెప్ప పాడింది.. కనుసైగ పాట.. కనుసైగ పాట

కనుపాప నవ్వింది.. కనులున్నచోట.. కలగన్నచోట.. అవి కలగన్నచోట

ChimataMusic.com

కనురెప్ప పాడింది.. కనుసైగ పాట.. కనుసైగ పాట

Patha Patala Parnasala